# దసరా లక్ష్మీ విజేతలు ఆడపడుచులే

## వేడుకగా నమస్తే తెలంగాణ దసరా షాపింగ్ బొనాంజా



*పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో నాల్గో డ్రా తీస్తున్న హోప్ అడ్వర్టయిజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కేఎస్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంకు జోనల్ మేనేజర్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, డిప్యూటీ జోనల్ మేనేజర్ సంజయ్ మానే, నమస్తే తెలంగాణ ,తెలంగాణ టుడే జనరల్ మేనేజర్ ఎస్ సురేందర్ రావు*

ఖైరతాబాద్, అక్టోబర్ 5 : నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దసరా షాపింగ్ బొనాంజా లక్కీ డ్రా విజేతల జీవితాల్లో పండుగ సంతోషాన్ని నింపుతున్నది. కేఎల్ఎం ఫ్యాషన్ మాల్, బిగ్‌సీ, ఆల్మండ్ హౌజ్ భాగస్వామ్యంతో, టీవీ పార్ట్‌నర్‌గా టీన్యూస్, సుమన్ టీవీ డిజిటల్ పార్ట్‌నర్‌గా దసరా షాపింగ్ బొనాంజా నాల్గో రోజు లక్కీ డ్రా లక్డీకాపూల్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో శనివారం సాయంత్రం నిర్వహించారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు జోనల్ మేనేజర్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, డిప్యూటీ జోనల్ మేనేజర్ సంజయ్ మానే, చీఫ్ మేనేజర్ నిదీశ్, నమస్తే తెలంగాణ తెలంగాణ టుడే జనరల్ మేనేజర్ సురేందర్ రావు, హోప్ అడ్వర్టయిజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కేఎస్ రావు, నమస్తే తెలంగాణ ఏడీవీటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాజ్ రెడ్డిలు కలిసి ముగ్గురు లక్కీ విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి మానేపల్లిలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసిన తేజస్విని (కూ.నం.013860), ద్వితీయ బహుమతి కున్ హుందాయ్‌లో కారు కొనుగోలు చేసిన ఎ. సిందూర (కూ.నం. 011651), తృతీయ బహుమతి మానేపల్లిలో షాపింగ్ చేసిన సంధ్య (కూ.నం. 014136) గెలుపొందారు.

### నమస్తేతో ఐదేండ్ల ప్రయాణం



నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దసరా షాపింగ్ బొనాంజా లక్కీ డ్రా ద్వారా ప్రజలకు పండుగ బహుమతులను అందించడం అభినందనీయం. నమస్తేతో తమ ఐదేండ్ల ప్రయాణం విజయవంతంగా సాగుతుంది. ఈ వేడుకలో తాము భాగస్వాములం కావడం ఎంతో ఆనందంగా ఉంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతాదారులకు అరచేతిలో బ్యాంకును తీసువచ్చేలా పీఎన్‌బీ-1 యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈ యాప్ ద్వారా బ్యాంకు అందిస్తున్న అన్ని సేవల సమాచారంతో పాటు నేరుగా ఎకౌంట్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. దసరా బొనాంజా విజేతలకు శుభాకాంక్షలు.

*-దీపక్ కుమార్ శ్రీవాస్తవ, జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంకు*

### ముగ్గురు లక్కీ విజేతలు మహిళలే...



దసరా పండుగ సందర్భంగా నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో దసరా షాపింగ్ బొనాంజా ద్వారా వినియోగదారులకు దసరా ముందే పండుగ వాతావరణం సంతరించుకున్నది.బంపర్ డ్రా అనగానే సహజంగా ఇదేదో మార్కెటింగ్ జిమ్మిక్కు అనుకునే నేటి రోజుల్లో అత్యంత పారదర్శకంగా స్పాన్సర్స్ దగ్గరకు కూపన్లు తీసుకెళ్లి వారి కార్యాలయంలో, వారి సమక్షంలోనే డ్రా నిర్వహించడం అనే విషయంలో నమస్తే తెలంగాణను అభినందించాల్సిందే. ప్రతి ఒక్కరూ ఈ దసరా షాపింగ్ బొనాంజాలో భాగస్వాములై బహుమతులు గెల్చుకోవాలి. నాల్గో రోజు లక్కీ డ్రాలో మూడు బహుమతులు మహిళలే గెల్చుకోవడం గొప్ప విషయం.

*-కేఎస్ రావు, డైరెక్టర్, హోప్ అడ్వర్టయిజింగ్ ప్రైవేట్ లిమిటెడ్*





## వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

మల్కాజిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మమతారెడ్డిల కూతురు శ్రేయారెడ్డి, ఆదిత్యల వివాహం ఈనెల 27న జరగనుంది. కాగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి శనివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావులను కలిసి ఆహ్వానించారు.

*– మల్కాజిగిరి, అక్టోబర్ 5:*

# జలమండలిలో మళ్లీ ఓటీఎస్..!

**ఈ నెల 31 వరకు పెండింగ్ నీటి బకాయిల చెల్లింపునకు అవకాశం**

**ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ**



సిటీబ్యూరో, అక్టోబరు 5 (నమస్తే తెలంగాణ ) : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న నీటి బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం మళ్లీ ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) అవకాశాన్ని కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల మొదటి నుంచి ఈ పథకం అమల్లోకి రాగా 31వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించకుండా ఉన్న వారికి ఎలాంటి ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా బకాయిలు చెల్లించే సువర్ణ అవకాశాన్ని కల్పించింది. జలమండలిలో నీటి బకాయిలు పెరిగిపోతుండటంతో వాటిని తగ్గించేందుకు ఓటీఎస్ అమలు చేయాలని జలమండలి గత నెల ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం అందుకు అనుమతులిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఈ ఓటీఎస్ కింద వినియోగదారులు తమ బకాయిలను చెల్లించవచ్చు. ఈ పథకం అక్టోబరు నెలాఖరు వరకు అమల్లో ఉంటుంది. జలమండలిలో గతంలో రెండు సార్లు ఈ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీంను బీఆర్ఎస్ హయాంలో 2016, 2020లో ఆమలు చేశారు.

### నిబంధనలు

- ఓటీఎస్ ఈ నెల 31 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది.
- నల్లా కనెక్షన్ యాక్టివ్‌లో ఉన్న వారు అర్హులు.
- గతంలో ఓటీఎస్ పథకాన్ని వినియోగించుకోని వారు ఒకేసారి బిల్లు చెల్లిస్తే ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ అవుతాయి.
- గతంలో ఓటీఎస్ పథకం ద్వారా ప్రయోజనం పొందిన వినియోగదారులకు 50 శాతం వరకు బిల్లు మాఫీ అవుతుంది.
- ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వినియోగదారులు భవిష్యత్తులో 24 నెలల పాటు తప్పనిసరిగా క్రమంగా బిల్లులు చెల్లిస్తామని ఆఫిడవిట్ రాసివ్వాలి. అంతేకాకుండా బిల్లు చెల్లింపుల విషయంలో వారు విఫలమైతే ఈ పథకం కింద వారు పొందిన ప్రయోజనాన్ని రద్దు చేస్తారు.
- తమ నల్లా కనెక్షన్..డిస్ కనెక్షన్ స్థితిలో ఉన్న వినియోగదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకుంటే ఇప్పటి దాకా పెండింగ్‌లో ఉన్న బిల్లు చెల్లించాల్సి ఉంటుంది.

### వడ్డీ మాఫీ పరిధి ఇలా

నల్లా బిల్లుల బకాయిలపై వడ్డీ మాఫీ కోసం అధికారులకు స్థాయిని బట్టి అమౌంట్ పరిధిని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. దీని ప్రకారం మేనేజర్ స్థాయిలో రూ. 2000 వరకు, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.2001 నుంచి రూ.10వేలు, జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.10,001 నుంచి రూ. లక్ష వరకు , చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.1,00,001 నుంచి అంతకంటే ఎక్కువ మాఫీ చేసే అధికారం ఉంది.

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించని వినియోగదారులు ఈ ఓటీఎస్ పథకాన్ని తీసుకొచ్చామని ఎండీ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ చివరి అవకాశాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ బకాయిలు చెల్లించి ఆలస్య రుసుం, వడ్డీ నుంచి మినహాయింపు పొందాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

## అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్ ప్రారంభం



సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): రాజస్థాన్‌లోని కోట కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్‌లోనూ తన సేవలను అందించునున్నట్లు అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్ సీఈఓ నితిన్ కుక్రేజా తెలిపారు. ప్రధానంగా నీట్, జేఈఈ పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో 5 కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, సుమారు 20వేల మంది విద్యార్థులకు రాబోయే 3 ఏండ్ల పాటు శిక్షణ ఇస్తామని అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్ సీఈఓ నితిన్ కుక్రేజా తెలిపారు. శనివారం నగరంలో ఏర్పాటు చేసిన అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్‌ను చీఫ్ నేషనల్ బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్ ప్రారంభించారని తెలిపారు.

## పీర్జాదిగూడలో మలబార్ గోల్డ్, డైమండ్ షోరూం ప్రారంభం



*పీర్జాదిగూడలో మలబార్ గోల్డ్, డైమండ్ షోరూం ప్రారంభించిన మేయర్ అమర్‌సింగ్*

సిటీబ్యూరో : అంతర్జాతీయ ఆభరణాల రిటైల్ వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ శనివారం మేడిపల్లి, పీర్జాదిగూడలో తమ కొత్త షోరూంనుశనివారం ప్రారంభించింది.రాష్ట్రంలో ఇది 22వ మలబార్ షోరూం. 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ అమర్‌సింగ్, డిప్యూటీ మేయర్ శివకుమార్, సుధీర్ రెడ్డి, మలబార్‌గ్రూప్ చైర్మన్ ఎం.పీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి నిస్సాన్ కొత్త మోడల్ కారు



సిటీబ్యూరో, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ) : నాగోల్‌లోని లక్ష్మీ నిస్సాన్‌లో కొత్త మోడల్ నిస్సాన్ మ్యాగ్నెట్ కారు శనివారం మర్కెట్లోకి విడుదల చేశారు. స్థానిక కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా, నిస్సాన్ ఏఎస్ఎం అశోక్ రెడ్డి, జనరల్ మేనేజర్ వినోద్, ఏజీఎం సుదర్శన్ పాల్గొన్నారు. కొత్త మోడల్ కారు వినియోగదారులను ఎంతగానో నచ్చుతుందని, ఎన్నో ప్రత్యేకలతో నిస్సాన్ మ్యాగ్నెట్ ఉంటుందని తెలిపారు.

## హామీలు మరిచి..కూల్చివేతలా



*సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి*

ఖైరతాబాద్, అక్టోబర్ 5 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు హామీల వర్షం కురిపిస్తూ రూపొందించిన మ్యానిఫెస్టోను పక్కన పెట్టి పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారని వక్తలు అభిప్రాయపడ్డారు. హైడ్రా, మూసీ బాధితులకు అండగా ఓకే టీవీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం చానల్ ఎండీ శ్రావ్య అధ్యక్షతన నిర్వహించారు. సెంటర్ ఫర్ పొలిటికల్ లీడర్‌షిప్ అండ్ పాలసీ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్, న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. మూడు దశాబ్దాలుగా మూసీ పరీవాహక ప్రాంతాల్లో కబ్జాలు జరుగుతూనే ఉన్నాయని, ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అనేక ప్రజా సమస్యలను సుమోటోగా తీసుకొని కోర్టుకు ఇచ్చే న్యాయస్థానాలు హైడ్రా కమిషనర్ రంగనాథ్ విషయంలో వ్యవహరించిన తీరు ప్రశ్నార్థకంగా ఉందన్నారు. రంగనాథ్ దివ్యాంగుడైతే కాదని, అలాంటి టప్పుడు ఆయనను ఎందుకు కోర్టు మెట్లు ఎక్కించలేదని ప్రశ్నించారు. ఆయన హైకోర్టుకు రాలేరా.... ఆయన మీ ముందుకు వచ్చి సంజాయిషి చెప్పలేరా....ఆఫీసులో కూర్చొని సమాధానం చెప్పడంలో ప్రజలు ఏం అర్థం చేసుకోవాలన్నారు. అలాంటపుపడు సామాన్య ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. తక్షణమే జీవో 99ను సస్పెండ్ చేయాలని, న్యాయవ్యవస్థ అనేది అభాసు పాలు కావద్దన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్, న్యాయవాదులు రామారావు, వెంకట్, లేక్ రవి తదితరులు పాల్గొన్నారు.


## ఉచిత పార్కింగ్ కల్పించాలి



*నిరసన తెలుపుతున్న యువజన సంఘాల ప్రతినిధులు*

ఉప్పల్, అక్టోబర్ 5 : మెట్రో రైల్ ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, పీవైఎల్ యువజన సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఉప్పల్ మెట్రో డిపో వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా పెయిడ్ పార్కింగ్ పేరుతో దోచుకుంటున్నారని తెలిపారు. మెట్రో ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో నిర్వాహకులపై ఉందన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, పీవైఎల్ రాష్ట్ర నేత కృష్ణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ బుక్ ఫెయిర్ కమిటీ ఎన్నిక



*రామచంద్రమూర్తి కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం*

చిక్కడపల్లి,అక్టోబర్ 5 : 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ గౌరవ సలహాదారులుగా ప్రముఖ సాహితీవేత్త రామచంద్రమూర్తి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను బుక్ ఫెయిర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుక్ ఫెయిర్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారులను ఎన్నుకున్నారు. బుక్ ఫెయిర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కవి యాకుబ్,ఆర్.వాసు మాట్లాడుతూ బుక్ పెయిర్‌ను డిసెంబర్ చివరి వారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మంగళ గౌరీలో కంచిపట్టు చీరలు



సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): జూబ్లీహిల్స్ మంగళగౌరి గ్రాండీయర్ షోరూంలో కంచిపట్టు చీరలు కనువిందు చేస్తున్నాయి. ఆది పరాశక్తి ధర్మ పరిరక్షణ కోసం తొమ్మిది రూపాలు ధరించి నేటికి ఆ అవతారాలకు ప్రతీకలుగా నవరాత్రులలో పూజలు అందుకుంటుంది. ఆ పురాణ గాథను ఆధారంగా చేసుకొని జూబ్లీహిల్స్ మంగళగౌరి గ్రాండీయర్ షోరూంలో తొమ్మిది రంగులు, డిజైన్లతో కూడిన కంచి పట్టు చీరలను కొనుగోలుదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో విజయానికి ప్రతీకగా నవరాత్రి పూజల ప్రత్యేకతలను ప్రతిబింబిస్తూ వివిధ రంగుల కంచిపట్టు చీరలను కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నాయని షోరూం మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు.

### బతుకమ్మ సంబురం



పేట్లబుర్జ్‌లోని సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీసు గ్రౌండ్స్‌లో నగర పోలీసు విభాగం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు నగర పోలీసు కమిషనర్ సీవీ.ఆనంద్, లలిత దంపతులు హాజరయ్యారు. మహిళా పోలీసులు, సిబ్బంది బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో సందడి చేశారు.

–సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ):

### నారాయణ విద్యార్థులకు స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ అవార్డులు

సిటీబ్యూరో, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ) : నారాయణ విద్యార్థులకు స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ రివార్డు పాలసీని ప్రకటించింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నారాయణ స్కూల్ విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తించి వారికి ప్రోత్సాహకాలను అందించనుంది. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాసక్తిని పెంపొందించేలా నారాయణ సంస్థ చొరవ తీసుకున్నట్లుగా విద్యాసంస్థల ప్రెసిడెంట్ పునీత్ కొత్తప తెలిపారు. ఈ పాలసీ ద్వారా జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబర్చి బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించిన వారికి రూ. రూ. 6వేల నుంచి రూ. 2వేల వరకు నగదు బహుమతిని అందజేయనున్నారు. వీటితో పాటు అంతర్జాతీయ వేదికల్లో పాల్గొన్న విద్యార్థులకు రూ. 10వేల రివార్డును అందిస్తామని ప్రెసిడెంట్ పునీత్ స్పష్టం చేశారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆడపడుచులు నాల్గో రోజు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మహిళా ఉద్యోగులు, అసెంబ్లీలో ఎమ్మెల్సీ వాణీదేవితో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ భవన్‌లో మహిళా కార్పొరేటర్లు, సుందరయ్య పార్క్‌లో జాహ్నవి కళాశాల విద్యార్థులు, శిల్పారామంలో యువతులు, రవీంద్రభారతిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

అసెంబ్లీలో..



బీఆర్ఎస్ భవన్‌లో



శిల్పారామంలో..



మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో..



సుందరయ్య పార్కులో..

